


# కరపత్రం

SINCE 2014

ఆదివారం డిసెంబర్ 22 2024 సంపుటి :0 సంచిక : 74 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4

## అలాంటి ఘటనలు జరిగితే సినిమాలకు ప్రత్యేక రాయితీలు ఉండవు: సీఎం రేవంత్

### ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరుగుతాయంటే, తాను సీఎంగా ఉన్నంత కాలం ప్రత్యేక రాయితీలు కల్పించబోనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా సంచలన ప్రకటన చేశారు.
- ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరుగుతాయంటే సినీ పరిశ్రమకు ప్రత్యేక రాయితీలు కల్పించనని స్పష్టం చేశారు.
- ప్రజలను ఇబ్బంది పెట్టిన ఎవరినీ ప్రభుత్వం వదిలి పెట్టదని హెచ్చరించారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్నాడు. అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ప్రకటన చేయాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు. ఈ అంశంపై సీఎం స్పందించి ప్రకటన చేశారు. తాజా పరిస్థితులపై ప్రతిపక్షాల విమర్శలు, సినిమా పరిశ్రమ వ్యవహారశైలిపైనా మాట్లాడారు.

"సంధ్య థియేటర్ ఘటన విషయంలో పోలీసులు వారి విధి నిర్వహణను సక్రమంగానే నిర్వహించారు. ఎప్పుడైతే అల్లు అర్జున్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారో రాజకీయ పార్టీలు, కొందరు వ్యక్తులు పైశాచికంగా, నీచంగా నన్ను తిడుతూ పోస్టులు పెట్టారు. సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళ చనిపోతే, 11వ రోజు వరకూ హీరో, ప్రొడ్యూసర్ ఎవరూ వారిని పరామర్శించలేదు. కనీసం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి దగ్గరికి కూడా పోలేదు. ఇది ఏ రకమైన మానవత్వం. ఇలా వ్యవహరించిన వారిని పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఉద్యమాలు చేశామని చెప్పుకొనే వాళ్లు, పదేళ్లు మంత్రిగా చేసిన వ్యక్తులు సోషల్‌మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టారు. ఉద్యమాల సమయంలో సినిమా షూటింగ్‌లు జరగొద్దని వీళ్లంతా దాడులు చేయలేదా?

2లో




## రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు: మంత్రి తుమ్మల

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
- శాసనసభలో ఆయన మాట్లాడారు.
- "మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు.

గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచాం. భారాస ఏది చెబితే.. అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం.

పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే.. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాం" అని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు

2లో



## 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే మేమంతా రాజీనామా చేస్తాం: కేటీఆర్



- సాగు విస్తీర్ణం పెరగాలనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇచ్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.
- శాసనసభలో ఆయన మాట్లాడారు. "2019-20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలుంది.
- 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలని నివేదికలో చెప్పారు.

2లో

## భారాస పాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు: మంత్రి కోమటిరెడ్డి

- భారాస హయాంలో గరిష్ఠంగా 14 గంటల కరెంట్ మాత్రమే వచ్చేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు.
- ఒక సబ్‌స్టేషన్‌లో లాగ్ బుక్ పరిశీలిస్తే ఈ విషయం తెలిసిందని చెప్పారు.
- ఆ 14 గంటల్లోనూ ఐదారు సార్లు కోతలుండేవని విద్యుత్ సిబ్బంది చెప్పేవారన్నారు.
- శాసనసభలో ఆయన మాట్లాడారు. "భారాస 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేదు.. ఆధారాలు పంపిస్తాం.
- నల్గొండ జిల్లాలో ఆ పార్టీ హయాంలో కొత్తగా ఒక ఎకరా సాగులోకి వచ్చినా.. నేను రాజీనామా చేస్తా.




ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్.. దాని పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దే. భారాస పాలనలో నీళ్లు, విద్యుత్.. ఏమీ ఇవ్వలేదు. వాళ్ల పాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు. మిషన్ భగీరథ ద్వారా కుళాయి నీళ్లు వచ్చాయని ప్రజలు చెబితే.. మరో సారి ఓట్లు అడగం. మిషన్ భగీరథలో రూ.50 వేలకోట్లు తినేశారు" అని కోమటిరెడ్డి ఆరోపించారు.

(%ఱవశ్రీఖఅస్త్రుఖు అవషం)

మంత్రి ఆరోపణలను భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. "మిషన్ భగీరథకు అయిన ఖర్చు రూ.28 వేల కోట్లు. రూ.50 వేల కోట్లు తిన్నారని మంత్రి కోమటిరెడ్డి ఎలా మాట్లాడతారు? మంత్రి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి. కాళేశ్వరం ద్వారా నల్గొండ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. నల్గొండలో వైద్య కళాశాల పెట్టింది కేసీఆర్. ఉమ్మడి నల్గొండలో యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశాం" అని హరీశ్ రావు అన్నారు.

2లో

## పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత


సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు.

- పటాన్‌చెరు అర్బన్: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు.
- కిలో ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.
- దీని విలువ సుమారు రూ.కోటి ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. పోలీసులు, యాంటీ నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టారు.



2లో

## మిఠాయిల దుకాణంలోకి దూసుకెళ్లిన డీసీఎం.. ముగ్గురి మృతి




దేవరకొండ: మిఠాయిల దుకాణంలోకి డీసీఎం దూసుకెళ్లిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణ శివారు పెద్ద దర్గా వద్ద చోటు చేసుకుంది. మృతులను అబ్దుల్ ఖాదర్, హాజీ, నబీనగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మా ప్రభుత్వ హయాంలో ఈశాన్యంలో శాంతి: అమిత్ షా

- మోదీ పదేళ్ల పాలనలో దాదాపు 9వేల మంది మిలిటెంట్లు లొంగిపోయారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.



2లో

# సంపాదకీయం

## జమిలితో కొత్త ఎన్నికల వ్యవస్థ

దేశమంతా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే పట్టుదలతో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎట్టకేలకు ఈ ప్రక్రియలో ఒక ముందడుగు వేసింది. డిసెంబర్ 17న జమిలి ఎన్నికలకు సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు–2024, కేంద్రపాలిత చట్ట సవరణ బిల్లు–2024 అనే రెండు ముసాయిదా బిల్లులను లోక్‌సభలో కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ప్రధాని మోదీ సూచన మేరకు ఈ బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించనున్నట్లు మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ స్పష్టం చేశారు. దీని ద్వారా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశాలు కల్పించినట్టు అవుతుందనే భావన కేంద్ర ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అందరూ ఊహించినట్లుగానే ఈ బిల్లులు రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నాయంటూ ప్రతిపక్షాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ప్రభుత్వం మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇవి రాజ్యాంగ మూల స్వరూపానికి, సమాఖ్య వ్యవస్థకు ఎటువంటి భంగం కలిగించవని పేర్కొంది. ఈ సవరణల ద్వారా రాష్ట్రాల అధికారాలను తగ్గించడం లేదా లాగేసుకోవడం జరగదని స్పష్టం చేసింది. జమిలి ఎన్నికలు దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. రాజ్యాంగ సవరణలు కూడా చేయాలి కాబట్టి దీనిపై పార్లమెంట్‌లో కూడా పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయిలో భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉంటుంది కానీ, ప్రాంతీయ భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉండదనే భయంతో ఈ జమిలి ఎన్నికల విధానాన్ని సహజంగానే కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తాయి. అందులోనూ మన దేశంలో ఏ విధానం పైనైనా విభేదాలు తలెత్తగానే పార్టీలు ఆరోగ్యకరమైన చర్చను ప్రోత్సహించే బదులు త్వరపడి ఏకపక్ష నిర్ణయానికి వచ్చేస్తాయి. కీలకమైన అంశాలపై సామరస్య వాతావరణంలో చర్చ జరగడం చాలా అరుదవుతోంది. ప్రత్యర్థుల భావాలను సానుభూతితో అర్థం చేసుకునే ప్రయత్నం గానీ, తమ వాదనను సాక్ష్యాధారాలతో హేతుబద్ధంగా వివరించి ఎక్కువమందిని తమ మార్గం వైపు ఆకర్షింపజేసుకునే ప్రయత్నం గానీ మన సమాజంలో కొరవడుతున్నాయి.

దేశమంతా ఒకేసారి ఎన్నికలు అనేది మొత్తం దేశాన్ని ప్రభావితం చేసే అంశం కాబట్టి పార్లమెంట్‌లో పూర్తిస్థాయిలో చర్చ జరగాలి. కేవలం జమిలి ఎన్నికల నిర్వహణ ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే అయితే అది వృథా ప్రయాసే అవుతుంది. ఈ విధానంపై ఇప్పుడు సర్వత్రా కనిపిస్తున్న ఆసక్తిని మన ఎన్నికల వ్యవస్థను మెరుగుపరిచే సదవకాశంగా వినియోగించుకోవడం అవసరం. ఎన్నికల సంస్కరణలు అనగానే నేర చరితులు, పార్టీల విరాళాలు, సంపన్న అభ్యర్థులు, నల్ల డబ్బుతో ప్రచారం, ఓట్ల కొనుగోలు తదితర అంశాలన్నీ ప్రస్తావనకు వస్తాయి. తరచి చూస్తే ఇవన్నీ ఒకే సంక్షోభానికి బహురూపాలు. ఒకే రోగానికున్న రకరకాల లక్షణాలు అని కూడా చెప్పుకోవచ్చు. నేతలు వ్యక్తిగతంగా అవినీతి చేసినా, పార్టీ గెలుపు కోసం చేసినా ప్రజలకు మాత్రం నష్టంలో తేడా ఏమీ ఉండదు. పోయేది ప్రజల సొమ్మే. మనం చేస్తున్న తప్పిదం ఏమిటంటే.. మనం కోరుకుంటున్న లక్ష్యాల్ని సాధించుకోవడానికి, తగిన వ్యవస్థల్ని నిర్మించుకోవడానికి కావలసిన సంస్కరణల కోసం ప్రయత్నించకపోవడం.

మన దేశంలో గత ఏడు దశాబ్దాలుగా ప్రజల సమస్యలు మరింత పెరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ముసుగులో మన దేశంలో జరిగే ఎన్నికలు... ఒక తంతు మాత్రమే అని మనమంతా ఒప్పుకోక తప్పదు. అటు నేతలు, ఇటు ప్రజలు చెరోదిక్కున సమస్యను పెంచి పోషిస్తూ సంక్షోభం దిశగా వెళ్తున్నారు తప్ప, ఈ విష వలయాన్ని ఛేదించే పరిష్కారాల మీద దృష్టి పెట్టడం లేదు. పేదరికంలో ఉన్నవారు ఈ రాజకీయం ఇంతే, అవినీతిపరులైన నేతల నుంచి దక్కిందే చాలు అన్నట్టు ఓటును వృథా చేస్తున్నారు. ఈ రాజకీయం కుళ్లిపోయింది, ఎవరో దైవదూతలు వస్తే తప్ప మార్పు తేవడం కుదరదు అనుకునే చాలామంది ఆలోచనాపరులు, మధ్యతరగతి వారు ఎన్నికల ప్రక్రియ పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. అసలు ఈ వ్యవస్థే మంచిది కాదు, దీన్ని పూర్తిగా కూలదోసి మరో వ్యవస్థను తేవాలని మరికొందరు పిడివాదులు భావిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఉన్న వ్యవస్థను పూర్తిగా కూలదోసి, దాంతో సంబంధం లేకుండా కొత్త వ్యవస్థ వచ్చి విజయవంతమైన దాఖలాలు లేవు. కాబట్టి గతంలో మన వ్యవస్థలోని మంచిని కొనసాగిస్తూ వినియోగించుకుంటూనే, నూతన వ్యవస్థల నిర్మాణం చేసుకోవాలి. అందుకే ఇప్పుడు ఉన్న ఎన్నికల వ్యవస్థని ప్రక్షాళన చేయాలి. పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండాలంటే ఇప్పుడైనా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలూ కలిసి కొన్ని కఠిన నిర్ణయాలు, కొన్ని సంస్థాగత నిర్ణయాలు తీసుకోక తప్పదు. మొదటిది– సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను ఎంపికచేసి, వారికి తగిన అధికారాలను, సిబ్బందిని ఇచ్చి వెన్నుతట్టి ప్రోత్సహించడం. రెండవది–నేరగాళ్ళను, ముఠా నాయకులను ఎన్నికలకు దూరంగా ఉంచడం. ఆత్మస్తుతి, పరనింద మాని అన్ని రాజకీయ పార్టీలూ ఇకనైనా పరిస్థితిని మార్చడానికి నడుం కట్టాలి. నాలుగు సీట్లు పోయినా ఫర్వాలేదు, మేం మాత్రం మా పద్ధతి మార్చుకుంటున్నాం అని ప్రజలకు ప్రత్యక్షంగా రుజువు చేయగలగాలి. ఇదే సందర్భంలో ధన రాజకీయాలకు లభిస్తున్న తాత్కాలిక ఆదరణను జన రాజకీయంగా భ్రమింపజేయకుండా... సమర్థులు, నిజాయితీపరులు, ముఖ్యంగా యువత నాయకత్వం బాధ్యతల్ని అందుకోవాలి. వారు వీలున్నంతకాలం చేశాక తమ తర్వాతి తరానికి ఆ బాధ్యతల్ని బదిలీ చేసేలా రాజకీయ, పాలనా, ఎన్నికల వ్యవస్థల్ని మార్చే సంస్కరణల్ని తెచ్చుకోవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం ఇప్పుడు ప్రజల ముందున్న ప్రధాన లక్ష్యం. ఎన్నికల విషయంలో ప్రభుత్వాలు, పార్టీలు, ప్రజలు ఈ వాస్తవాల్ని గుర్తిస్తే... ఖచ్చితంగా జమిలి విధానం ఎన్నికల సంస్కరణలో ఒక కీలక ముందడుగు అవుతుంది.

# బడిలో బంగ్లాదేశ్ పిల్లలుంటే చెప్పండి.. దిల్లీ స్కూళ్లకు సర్క్యులర్

దిల్లీ: పాఠశాలల్లో బంగ్లాదేశ్‌కు చెందిన పిల్లలుంటే.. తమ దృష్టికి తీసుకోవాలని దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అక్కడి పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేసింది. బడులలో విద్యనభ్యసిస్తున్న అక్రమ వలసదారుల పిల్లలను గుర్తించాలని ఆదేశాలు జారీ చేసింది. వారికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ కాని విషయం నిర్ధరించుకోవాలని సూచించింది. దిల్లీలో నివసిస్తున్న అక్రమ వలసదారులను గుర్తించాలని ఇదివరకే లెఫ్టినెంట్ జనరల్ కార్యాలయం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో అధికార ఆప్, భాజపా మధ్య వలసదారుల సమస్య అనే అంశం కీలకం కానుంది.

దిల్లీలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు చేసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని అన్ని మున్సిపల్ జోన్‌లను కార్పొరేషన్ ఆదేశించింది. డిసెంబరు 31లోగా ఎంసీడీ డిప్యూటీ కమిషనర్ ద్వారా యాక్షన్ టేకప్ రిపోర్ట్‌ను సమర్పించాలని కోరింది. “దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇస్తున్నప్పుడు అక్రమ వలసదారులను గుర్తించడానికి విద్యా శాఖ తగిన చర్యలు తీసుకుంటోంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి పిల్లలను గుర్తించేందుకు డ్రైవ్‌లను చేపట్టాలని కోరాము” అని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు.

ఈ ఆదేశాలపై ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ స్పందిస్తూ అక్రమ వలసదారుల పేరుతో మున్సిపల్



కార్పొరేషన్ పూర్వాంచల్ నుంచి వలస వచ్చిన ప్రజలను అవమానపరుస్తోందని అన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారిని రోహింగ్యా, బంగ్లాదేశీ చొరబాటుదారుల జాబితాలో చేర్చారని మండిపడ్డారు. ఈ ఆర్డర్ ద్వారా ఉత్తరప్రదేశ్, బిహార్ నుంచి వలస వచ్చిన పేదలను అగౌరవపరచాలని..వారి నివాసాలు, దుకాణాలను కూల్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పూర్వాంచలీలు తూర్పు ఉత్తర ప్రదేశ్, బిహార్ నుంచి దిల్లీకి వలస వచ్చారు. అక్కడి ఓటర్లలో దాదాపు 42 శాతం వారే ఉన్నారు. బురారీ, లక్ష్మీ నగర్, ద్వారక వంటి కీలక ప్రాంతాలతో సహా దిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలలో వీరి ప్రభావం అధికంగా ఉంది.

## ఎంవీఏకు షాక్.. పురపాలక ఎన్నికల్లో ఉద్ధవ్ పార్టీ ఒంటరిగానే పోటీ..!



ముంబయి: శివసేన (యూబీటీ) కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర రాజధాని ముంబయి పురపాలక ఎన్నికల్లో ఆ పార్టీ ఒంటరిగా పోటీ చేసే అవకాశం ఉందని సీనియర్ నేత సంజయ్ రౌత్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్)లతో పొత్తు పెట్టుకునేది లేదంటూ సున్నితంగా చెప్పారు. దీనిపై త్వరలో తమ పార్టీ నిర్ణయం వెల్లడించనుందని అన్నారు.

“ముంబయి పురపాలక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలంటూ శివసేన (యూబీటీ) కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే వారితో త్వరలో సమావేశం కానున్నారు. అనంతరం తుది నిర్ణయాన్ని వెల్లడిస్తాం. అయితే.. దీన్నిబట్టి మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) విచ్ఛిన్నమైనట్లు అర్థం చేసుకోవద్దు. గతంలో మేము భాజపాతో కలిసి ఉన్న సమయంలోనూ ఒంటరిగా పోటీ చేసిన సందర్భాలూ ఉన్నాయి” అని సంజయ్‌రౌత్ గుర్తు చేశారు. కాగా.. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి మెరుగైన పనితీరు కనబరిచినప్పటికీ.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. 288 అసెంబ్లీ స్థానాలుండగా.. మహాయుతి కూటమి 230 సీట్లతో భారీ విజయం సాధించింది. మరోవైపు, ప్రతిపక్ష స్థానంలో ఉన్న ఎంవీఏ 48 సీట్లకే పరిమితమైంది. అయితే.. ఈ ఘోర పరాజయానికి కాంగ్రెస్ అతివిశ్వాసమే కారణమంటూ ఉద్ధవ్ ఠాక్రే పార్టీ నిందించింది. దిల్లీ మద్యం కేసు.. కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి అనుమతిచ్చిన ఎల్జీ సీట్ల పంపకాల చర్చల సమయంలో ఆ పార్టీ వైఖరి మమ్మల్ని ఎంతో బాధించిందని.. ఉద్ధవ్ ఠాక్రేను ముందుగానే సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే ఫలితాలు వేరుగా ఉండేవని పేర్కొంది. ఈక్రమంలోనే సంజయ్‌రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీన్ని బట్టి వచ్చే ఏడాది జరగనున్న పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ ), ఎన్సీపీ (ఎస్పీ)తో శివసేన (యూబీటీ) పొత్తు కుదుర్చుకునే అవకాశం లేనట్లు అవగతం అవుతోంది.


## మా ప్రభుత్వ హయాంలో ఈశాన్యంలో శాంతి: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

అగర్తల: ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో దేశంలో ఉగ్రదాడులు తగ్గుముఖం పట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ పదేళ్లలో ఈశాన్య భారత్‌లో దాదాపు 9వేల మంది సాయుధ మిలిటెంట్లు లొంగిపోయారని అన్నారు. అగర్తలలో జరిగిన నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ (ఎన్‌ఈసీ) 72వ ప్లీనరీ సమావేశంలో అమిత్ షా పాల్గొని, ప్రసంగించారు. 20 శాంతి ఒప్పందాల ద్వారా ఈశాన్య భారత్‌లో ప్రధాని శాంతి నెలకొల్పారని..రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య భారత్‌లో రైలు అనుసంధానత కోసం రూ.81 వేల కోట్లు, రోడ్ల నిర్మాణానికి రూ.41 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు.

అంతే కాకుండా ఈ రాష్ట్రాల్లో సేంద్రియ సాగుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. దీనికోసం ఇప్పటికే నేషనల్ ఆర్గానిక్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సేంద్రీయ ఉత్పత్తుల ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతి కోసం ఎన్‌ఓసీఎల్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఈశాన్య రాష్ట్రాల సీఎంలందరినీ అభ్యర్థించారు. గత నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి పోలీసులు వేర్పాటువాదులతో పోరాడారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో వారి దాడులు తగ్గాయి కాబట్టి.. ఇకపై ప్రజలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు యంత్రాంగం తీరులో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హోంమంత్రి పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన మూడేళ్లలోపు బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని షా సూచించారు.

## మోదీజీ.. కువైట్‌లో మా తాతను కలవండి.. నెటిజన్ పోస్టుకు స్పందించిన ప్రధాని



ప్రధాని నేరేంద్ర మోదీ శనివారం కువైట్ కు చేరుకున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. తన తాత కువైట్‌లో ఉంటారని, ఆయన్ను కలవాలంటూ ఓ నెటిజన్ మోదీని అభ్యర్థించారు. ఈ పోస్టుకు ప్రధాని స్పందించడంతో పాటు ఆయన్ను కలిసేందుకు అంగీకరించారు.

‘కువైట్‌లో ప్రవాస భారతీయులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు కదా. ఈ సందర్భంగా మా తాత, 101 ఏళ్ల మంగళ్ సేన్ హండా ను కలవాల్సిందిగా కోరుతున్నాను. ఆయన గతంలో ఇండియన్ ఫారిన్ సర్వీస్ లో పనిచేశారు. ఆయనకు మీరంటే ఎంతో అభిమానం’ అని శ్రేయ జునేజా పేర్కొన్నారు. ఆమె తాతగారి వివరాలను ప్రధాని కార్యాలయానికి పంపించినట్లు తెలిపారు. ప్రధాని మోదీ ఈ పోస్టుకు స్పందించారు. ‘కచ్చితంగా.. ఈ రోజు కువైట్‌లో హండాను కలిసేందుకు ఎదురుచూస్తున్నా’ అంటూ బదులిచ్చారు.

కువైట్ పర్యటనకు బయలుదేరిన మోదీ

ఇదిలా ఉండగా.. ప్రధాని మోదీని అభిమానించే వ్యక్తుల్లో మంగళ్ సేన్ హండా ఒకరు. 2023లో హండా 100వ పుట్టినరోజున ప్రధాని మోదీ ఆయనకు ఒక లేఖను పంపారు. అందులో హండా ఐఎఫ్ఎస్ అధికారిగా ఉన్నప్పుడు భారత దౌత్య సంబంధాలతో పాటు.. ప్రపంచంలోని సంక్లిష్టమైన సమస్యల పరిష్కారానికి కృషిచేసిన తీరును అభినందించారు. ఈ లేఖను పంచుకుంటూ హండా ఎక్స్ వేదికగా ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందుతోందని కితాబిచ్చారు.

ఇక, రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. కువైట్‌కు చేరుకున్నారు. ఆ దేశ రాజు షేక్ మిషాల్ అల్అహ్మద్ అల్ జుబేర్ అల్ సబహ్ ఆహ్వానం మేరకు ప్రధాని కువైట్‌లో పర్యటించనున్నారు. భారత ప్రధాని కువైట్‌కు వెళ్లడం 43 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. ఈ సందర్భంగా కువైట్‌లో జరిగే ‘హలా మోదీ’ కార్యక్రమంలో దాదాపు 4 వేల మంది ప్రవాస భారతీయులు పాల్గొననున్నట్టు అధికారులు తెలిపారు.

# అలాంటి ఘటనలు జరిగితే సినిమాలకు ప్రత్యేక రాయితీలు ఉండవు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

ఈ రోజు వాళ్లకు ఆ హీరో భగవత్ స్వరూపుడు అయ్యాడు. ‘అలాంటి వ్యక్తిని పోలీసులు ముట్టుకుంటారా’ అని ప్రశ్నిస్తున్నారు. ఓ మహిళ చనిపోయిన ఘటనలో విచారణకు పిలిస్తే దాన్ని కూడా ఈ రాజకీయ పార్టీలు తప్పుపడుతున్నాయి. ప్రభుత్వాన్ని బదనాం చేయాలని, ముఖ్యమంత్రిని తిట్టాలని నీచమైన భాష వాడారు.”

“సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని ఎవరూ ఇవ్వని విధంగా రాయితీలను మా ప్రభుత్వం కల్పించింది. టికెట్ ధరల పెంపునకు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ప్రజల ప్రాణాలు పోతుంటే కూడా వాళ్లను ఏమీ అనొద్దని అంటారేంటి? ఫిల్మ్‌స్టార్స్, సూపర్‌స్టార్, పొలిటికల్ స్టార్స్ హత్యలు చేసినా, వాళ్లను విచారించొద్దని మీరు చట్టం చేస్తానంటే అమలు చేస్తాం. బాబా సాహెబ్ అంబేడ్కర్ ఇచ్చిన చట్టం ప్రకారం సంధ్య థియేటర్ ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వాళ్లపై కేసులు పెట్టి విచారించాల్సిందే. బాధితులను ఆదుకోవాల్సిందే. ఒక్కరోజు అతను పోలీస్‌స్టేషన్‌కు పోయి వస్తే, ఏదో పెద్ద ప్రమాదం జరిగినట్టు కన్నీళ్లు కారుస్తున్నారు. ఈ సినీ ప్రముఖుల్లో ఒక్కరైనా ఆస్పత్రికి పోయారా? కానీ, ఆయన జైలు నుంచి రాగానే, వీళ్లంతా ఇంటికి క్యూ కట్టి, ఈ ప్రభుత్వాన్ని తిడుతున్నారు. ఆ పిల్లాడిని పరామర్శించేందుకు కొందరైనా సినీ ప్రముఖులు ముందుకు రాలేదంటే, సినీ ఇండస్ట్రీ , అందులోని ప్రముఖులు ఏం ఆలోచన చేస్తున్నారో, కోరుకుంటున్నారో తెలియదు”

“నేను సినీ ప్రముఖులకు ఒక విషయం స్పష్టంగా చెబుతున్నా. అమానవీయ ఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉపేక్షించదు. సినిమాలు తీసుకోండి, వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగ్‌లకు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం మా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. నేను కుర్చీలో ఉన్నంత వరకూ ఇలాంటి ఘటనలను ఉపేక్షించను. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవు. తెలంగాణ ప్రజల ప్రాణాలు కాపాడటమే నా బాధ్యత, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినీ ప్రభుత్వం వదిలి పెట్టదు” అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

## 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే మేమంతా రాజీనామా చేస్తాం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వం ఇచ్చిన నోట్ స్పష్టం చేస్తోంది.

4.50 లక్షల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. పోడు పట్టాలున్న గిరిజనులకు రైతుబంధు ఇస్తారో.. లేదో ప్రభుత్వం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. లేకపోతే.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మంత్రి చెప్పేవారు కాదు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ 20 శాతం మంది రైతులకే వస్తోంది. రైతుబంధు యథాతథంగా ఇస్తామంటే.. ఈ చర్చ ఎందుకు? పత్తి, కంది 8 నెలల పంట.. ఆర్థిక సాయం ఒక పంటకు ఇస్తారా? రెండు పంటలకు ఇస్తారా అనేది ప్రభుత్వం చెప్పాలి. పామాయిల్, మామిడి, ఉద్యాన పంటలకు రైతుభరోసా ఇస్తారా? 3 పంటలు సాగు చేసే రైతులకు మూడు విడతలుగా ఇస్తారా? మూడో పంటకు ఇవ్వాలని గతంలో రేవంత్ అన్నారు.

అసెంబ్లీ సమావేశాలు పది రోజులు పొడిగించాలి. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథపై చర్చ చేపట్టాలి. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కూడా ఒకరోజు చర్చ చేపట్టాలి. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా? భారాస హయాంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 24 గంటలు ఇస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సభ వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దాం. 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే భారాస శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుంది. రైతుబంధు మీద కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారం చేసింది. రైతు బతుకును మార్చిన గేమ్ ఛేంజర్ రైతుబంధు” అని కేటీఆర్ అన్నారు.

# పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

మొదటిపేజీ తరువాయి




సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్, టీజీ నాబ్ ఎస్పీ సాయి చైతన్య వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకల కోసం డ్రగ్స్ విక్రయించేందుకు రవాణా చేస్తున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందితులను పట్టుకున్నామన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ శివారులో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం సాయంత్రం టీజీ నాబ్, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి 1000 గ్రాముల నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీరిద్దరూ డ్రగ్స్ కేసులో నిందితులుగా గుర్తించారు. ముంబయికి చెందిన మహమ్మద్ సలీం అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దుబేలుగా పోలీసులు గుర్తించారు.

# మధ్యాహ్న భోజన పథకానికి సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటు చేయాలి

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజకవర్గం**



రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థుల కోసం మండలాల వారీగా సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో తరచూ మిడ్ డే మీల్స్ వ్యవస్థలో ఇబ్బందులు ఎదురవుతున్నందున మండల్ సెంటర్డ్ సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు హైజీనిక్ ఫుడ్ ని అందించాలని రావికంటి పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని వేలాది పాఠశాలల్లో మౌలిక వసతుల ఇబ్బందుల దృష్ట్యా , మరియు విలువైన బోధన కాలం వృధా అవుతున్న దృష్ట్యా మిడ్ డే మీల్స్ బాధ్యతలనుంచి హెడ్మాస్టర్స్ ను, టీచర్స్ ను తప్పించాలని మధ్యాహ్న భోజన ఏర్పాట్లకు వెంటనే ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని పవన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా ప్రెసిడెంట్ తుంగూరి సురేష్, జనరల్ సెక్రెటరీ గుర్రం శ్రీనివాస్ గౌడ్, టిఆర్టిఎఫ్ నాయకులు విజయ్ ఆనంద్ రావు, తూడూరి సతీష్ గౌడ్, గంగుల రణధీర్, కోరుట్ల రాజ్ కుమార్, మంచి కట్ల లక్ష్మీకాంతం, సిరాజ్, జీ. భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాలే అభివృద్ధికి నోచుకోలేదు..

**- కొత్తగా 6 గ్రామాలను కార్పొరేషన్లో కలపడం ఎందుకు..?**
**- ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాము..**
**- బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్..**





**కరపత్రం: శంకరపట్నం డిసెంబర్, 20**
కరీంనగర్ నగరపాలక సంస్థలో గతంలో విలీనం చేసుకున్న 8 గ్రామాలు నేటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఆయా గ్రామాల ప్రజలకు కనీసం తాగునీటి సదుపాయం కూడా కల్పించలేని దుస్థితిలో మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నప్పుడు, కొత్తగా ఆరు గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయడం అన్యాయమని, బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా 6 విలీన గ్రామాలను కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటన చేసిన దరిమిల దానిని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానం పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలు నేటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదని, విలీన గ్రామాలలో కనీస అవసరాలైన స్ట్రీట్ లైట్స్, మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమై డివిజన్లలో అంతర్భాగంగా మారిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి , ఆ ప్రాంతాలు అభివృద్ధి చేసిన తర్వాతే కొత్తగా గ్రామాల విలీనం చేయాలన్నారు.కరీంనగర్ స్మార్ట్ సిటీ గా కనిపిస్తుందా..!? గుండె మీద చేయి వేసుకుని చెప్పండి..?అధికారుల నిర్లక్ష్యంతో స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాలపరమైంది... స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎప్పుడైనా కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా..? మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్...కేంద్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేస్తే... పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయి.. అసలు కరీంనగర్ స్మార్ట్ సిటీగా కన్పిస్తోందా, గుండె మీద చేయి వేసుకుని చెప్పండని కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ శనివారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు.. సమావేశంలో కార్పొరేటర్ శ్రీదేవి అనేక అంశాలను లేవనెత్తి మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాల పరమైందని, స్మార్ట్ సిటీ పనులన్నీ ఎక్కడిక్కడ ఆగిపోయాయన్నారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిధులు ఒకరేమో సీడీఎఫ్ నిధులంటారు. ఇంకొకరేమో స్మార్ట్ సిటీ ఫండ్స్ అంటారని , అసలు స్మార్ట్ సిటీ స్కీం కింద ఎన్ని నిధులు కేటాయించారు? ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేశారు? వాటి పురోగతి ఏమిటి? తమకు పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు అనేక వార్తలొచ్చాయని, బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే సీడీఎఫ్ నిధులు ఎన్ని మంజూరయ్యాయి, వాటిని ఏయే పనులకు వినియోగించారు? ఎంత ఖర్చు చేశారు?.. పూర్తి వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎన్నడైనా కరీంనగర్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు. ఇకనైనకార్పొరేటర్లకు బ్యాచ్ ల వారీగా స్మార్ట్ సిటీ, సీడీఎఫ్ నిధులు, పనుల పురోగతిపై ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించాలని ఆమె కోరారు.

# పిల్లల సృజనాత్మకతను వెలికి తీసేందుకే బాలమేళా







**- నర్సాపూర్ సి.డి.పి.ఓ. హేమ భార్గవి**

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి/మెదక్ జిల్లా ప్రతినిధి:**
మెదక్ జిల్లా కౌడిపల్లి మహమ్మద్ నగర్ లో ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లలలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాలమేళా నిర్వహించినట్లు సిడిపిఓ హేమా భార్గవి తెలిపారు. శనివారం మండలంలోని మహమ్మద్ నగర్ రైతు వేదికలో మండల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలమేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమ భార్గవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యా బోధన చేస్తున్నామని చెప్పారు. పిల్లలు నేర్చుకున్న వాటిని బాలమేళాలో ప్రదర్శించడం జరిగిందన్నారు. ప్రైవేట్ కన్నా అంగన్వాడి కేంద్రాలన్ని ఆటపాటలతో విద్యాబోధన చేస్తూ సృజనాత్మకతను వెలికి తీస్తున్నామని చెప్పారు. ప్రతి నెల నాలుగో శనివారం ఈసీసీఈ(ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) డే నిర్వహించి పిల్లల ప్రగతిని తల్లిదండ్రులకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు తప్పక హాజరుకై పిల్లల ప్రగతిని పరిశీలించాలని తెలిపారు. పిల్లలు తల్లులు, గర్భిణీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. పిల్లలలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడిల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల సూపర్వైజర్లు లక్ష్మి కమర్ సుల్తానా తో పాటు నర్సాపూర్ ప్రాజెక్టు పరిధిలోని. ఐసీడీఎస్ సూపర్వైజర్లు, మండల అంగన్వాడి టీచర్లు, లబ్ధిదారులు, మహిళలు, స్థానికులు, పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్.

**కరపత్రం రామగిరి ప్రతినిధిడిసెంబర్ 21.**
కమాన్ పూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ను ఎంఈఓ విజయకుమార్ శనివారం ప్రారంభించారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల యందు శనివారం తల్లిదండ్రుల సమావేశం, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు... ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా పాఠశాల లోని విద్యార్థులు పోషక విలువలతో కూడిన... ఆహార పదార్థాలు తామే ఇంటి వద్ద స్వయంగా తయారు చేసి, పాఠశాలలో ఏర్పాటు చేసిన, స్టాల్స్ లో ప్రదర్శన గావించారు...ఈ ఫుడ్ ఫెస్టివల్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఐయిన విజయ్ కుమార్ ప్రారంభించారు.... పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి వచ్చినవిద్యార్థుల,తల్లిదండ్రులు... విద్యార్థులు ప్రదర్శించిన.ఫుడ్ ఫెస్టివల్ ని సందర్శించి విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల వంటకాలను, రుచి చూసి... అవి ఎలా తయారు చేసారో, దానిలో గల పోషక విలువల గురించి అడిగి తెలుసుకున్నారు..... భారతీయ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో గణిత దినోత్సవము ను ఘనంగా నిర్వహించారు.. విద్యార్థులు రంగోలి లో భాగంగా గణిత ఫార్ములా విలువలు..తెలిసేలా ముగ్గులు వేశారు ... వీటితో పాటు సూడోకు, క్విజ్ పోటీలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది... వీటిలో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులను గణిత ఉపాధ్యాయులు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ , గణిత ఉపాధ్యాయురాలు... సరళ ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...



## ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అనంతలక్ష్మి రవీందర్ నాయక్ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ లావుడియారాజు నాయక్. ....



**కరపత్రం ప్రతినిధి హన్మకొండ. డిసెంబర్ 21.**

హనుమకొండ జిల్లా ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ ఆఫీస్ అడ్వకేట్ కాలనీ లో ఈ రోజు బానోత్ అనంతలక్ష్మి రవీందర్ నాయక్ దంపతులను శాలువా పూలదండలతో బొకేలతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జిఎం లావుడియా రాజు నాయక్ చైతన్య డిగ్రీ కాలేజ్ సబ్ రిజిస్టర్ భూక్య మురళి భాస్కర్ రెడ్డి నాయక్ బిల్డర్ రాజు నాయక్ సేవలాల్ సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్ ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ డీజీఎం భూక్య మోహన్ నాయక్ కరంతోట్ తిరుపతి నాయక్ సుమన్ నాయక్ శ్రీనివాస్ జి ఎం అనిల్ వినోద్ అకౌంట్ సెక్షన్ అనిల్ రాజు టెలి కలర్స్ భావన మమత మానస రవి శంకర్ సతీష్ బోడ రాజేందర్ మహబూబాద్ ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ టీం ఇన్చార్జ్ హచ్చులాల్ నాయక్ ప్రవళిక యమునా మొదలైన వారు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అనంతలక్ష్మి రవీందర్ నాయక్

# తాడికల్ పాఠశాలలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్...

**కరపత్రం: శంకరపట్నం డిసెంబర్ 21**




తెలంగాణ వంటకాల దినోత్సవం ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ వంటకాల ప్రదర్శన, తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు తెలంగాణ వంటకాలపై అవగాహన కల్పించి, తెలంగాణ వంటకాల్లోని మధురమైన గుడాలు, సర్వపిండి గులాబీ జామ్ తో పాటు ఇతర వంటకాలను, వాటి పోషక విలువలను విద్యార్థులకు క్షేత్రస్థాయిలో చూపించి అవగాహన అవగాహన కల్పించినట్లు కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు....





**కరపత్రంప్రతినిధి, వీణవంక, డిసెంబర్ 21.**

వీణవంక మండల కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బస్టాండ్ కూడలి వద్ద భారీ కేకే ఏర్పాటు చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని,నిత్యం పేద పక్షాన కొట్లాడుతూ.. రైతుల పక్షాన అసెంబ్లీలో మాట్లాడుతూ.. కలువల ప్రాజెక్టును నిర్మించాలని కోరారని, యువ నాయకులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న యువ నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి అని, బి ఆర్ఎస్ కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్,వీణవంక మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి,ఉప సర్పంచ్ భానుచందర్, గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి మహేందర్, బిఆర్ఎస్ యువ నాయకులు మధు, యాసిన్,శ్రీకాంత్,బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు....



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 21..**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బీ ఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ...... హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిత్యం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా పనిచేస్తున్న ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి సంపత్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ , మాజీ మార్కెట్ చైర్మన్ పోల్సాని సత్యనారాయణరావు, ములుగు దిలీప్ ,వార్డు కౌన్సిలర్లు గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, జిగురు సదానందం, మాజీ ఫిషరీస్ కరీంనగర్ వైస్ చైర్మన్ ముద్రగణ నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్లతో పాటుబీ ఆర్ ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న

– మీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ డిసెంబర్ 21..**
మీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1337 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న మరియూ భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్టు ఫోన్ నం 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు తదితరులు పాల్గొన్నారు.





## సోలార్ విద్యుత్ తో సాగు అవుతున్న ఆయిల్ పామ్ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**కరపత్రం: రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 21.**
శనివారం వెల్గాల్పహాడ్ గ్రామంలో సోలార్ విద్యుత్ తో సాగు అవుతున్న ఆయిల్ పామ్ పంటను మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు కలవచెర్ల రాజేందర్ 5 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటతో పాటు అంతర పంటలుగా కొత్తిమీర, సరుగుడు, గోంగూర పంటలను సాగుచేసాడు. ఆయిల్ పామ్ పంటలో సూక్ష్మధాతు లోపానికి సంబంధించిన సలహాలు ఇవ్వడం జరిగింది. సందర్శనలో ఉద్యానవన అధికారి జ్యోతి, ఏ ఈ ఓ నవీన్, ప్రీతం, రైతులు వేణు, శంకర్ లు పాల్గొన్నారు

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన విజయవంతం

**– కలెక్టర్ గౌతం,**
**– అధికారుల పాత్ర అభినందనీయం**
**– అధికారులను అభినందించిన మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం**

**కరపత్రం దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 21**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన విజయవంతం చేయడంలో జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారుల పాత్ర ఎంతో అభినందనీయమని వారు ఎంతో బాధ్యతాయుతంగా వారి విధులు నిర్వహించారని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతంఅన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది శనివారంతో ముగియడంతో ఆమె ఢిల్లీకి బయల్దేరిన అనంతరం కలెక్టర్ గౌతం మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న హకీంపేట విమానాశ్రయానికి చేరుకొన్నప్పటి నుంచి ఐదు రోజుల పాటు తిరిగి వెళ్ళేంత వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఒకరినొకరు సమన్వయం చేసుకొంటూ ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించారని పర్యటన విజయవంతంలో వారి భాగస్వామ్యం ఎంతగానో ఉందని అభినందించారు. రాష్ట్రపతి రానున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో ఎంతో కృషి చేశారని తెలిపారు. అలాగే పోలీసు అధికారులు, సిబ్బంది , జిల్లా రెవెన్యూ శాఖ, సమాచార, రహదారులు, విద్యుత్తు, అటవీ శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, సివిల్ సప్లయి, అగ్నిమాపక శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పని చేయడం వల్లే రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా ముగిసిందని ఈ విషయంలో పర్యటన ప్రారంభం నుంచి మొదలుకొని ముగిసేంత వరకు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బంది అందరికీ కలెక్టర్ గౌతం అభినందనలు తెలిపారు



## వైద్య విధాన పరిషత్ లో జూనియర్ అసిస్టెంట్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ వరకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వండి......,

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 21....**
తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఏవో లకు వెంటనే అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ వైద్య విధాన పరిషత్ జాయింట్ సెక్రటరీ ఎం శ్రీదేవి లకు తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శనివారం రోజు హైదరాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ కు రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. చాలా సంవత్సరాలుగా వైద్య విధాన పరిషత్తులో సుప్రింటెంట్లకు కూడా ఏవో ఖాళీగా ఉన్న పోస్టులలో వెంటనే సుప్రింటెంట్లకు ఏవో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ ఎం శ్రీదేవి వెంటనే చొరవ తీసుకొని ప్రమోషన్లు ఇవ్వడానికి మా వంతు కృషి చేస్తామని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో డాక్టర్లకు మరియు స్టాఫ్ నర్స్ లకు ప్రతి ఒక్కరికి ప్రమోషన్లు ఇచ్చినప్పుడు అలాగే తెలంగాణ రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ వరకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారికి ఇచ్చిన రిప్రెసెంటేషన్లో విజ్ఞప్తి చేశారు





## ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు

**కరపత్రం రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 21.**
సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం సెంటినరీ కాలని, 8 ఇంక్లైన్ కాలనీలో నివసిస్తున్న రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఉద్యోగుల గృహాలను ఉత్తమ పర్యావరణహిత గృహాల ఎంపిక కమిటీ సందర్శించింది. ఈ పోటీల కోసం ముందుగా నమోదు చేసుకున్న గృహాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. కమిటీ కన్వీనర్ గుంజపడుగు రఘుపతి మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా పర్యావరణ పరిరక్షణ పట్ల ఉద్యోగుల కుటుంబాల్లో మరింత అవగాహన పెంచేందుకు ఈ పోటీలను గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో భాగంగా ఇంటి ఆవరణలో మొక్కలను పెంచడం, గృహాలను శుభ్రంగా ఉంచడం, విద్యుత్తును పొదుపుగా వాడటం, నీటిని సద్వినియోగం చేసుకోవడం, ఇంటిని అందంగా తీర్చిదిద్దడం లాంటి అంశాల ఆధారంగా ఉత్తమ గృహాలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపిక చేయబడిన గృహాల ఉద్యోగులకు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డిపిఎం గుర్రం శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ బాలికల పాఠశాలలో గణిత-శాస్త్ర దినోత్సవ వేడుకలు...

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 21...**
ఆదివారం రోజున శ్రీనివాస రామాంజనేయుల జన్మదిన రోజున పురస్కరించుకొని రాష్ట్రీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకునే కార్యక్రమాన్ని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాల ( గర్ల్స్. 1) విద్యార్థులు తేదీ 21 -12 శనివారం రోజున ముందస్తుగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు గణిత శాస్త్ర నైపుణ్యాన్ని ప్రధానోపాధ్యాయురాలు నదియా, కు ప్రదర్శించి వాటిపై వివరణలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నైపుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులను ఉపాధ్యాయుల బృందం అభినందించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ప్రిన్సిపల్ నదియా, కోఆర్డినేటర్ శ్రీవాణి, అశ్విని, గణిత ఉపాధ్యాయురాలు లావణ్య, మరియు సుస్మిత, హేమలత, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.. 7





## ఘన్ముకుల మోడల్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**(కరపత్రం ప్రతినిధి జమ్మికుంట)**
శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా వీణవంక మండలం ఘన్ముక్ల మోడల్ స్కూల్ విద్యార్థులకు రంగోలి పోటీలలను నిర్వహించారు. అంతకు ముందు విద్యార్థులకు మ్యాథ్స్ పై క్విజ్ పోటీలను నిర్వహించి, పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోయిాజ్ బేగ్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కిషన్ దాస్, హలీమాబీ , సందీప్ లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

